ఆదివారం అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

04-09-2025,గురువారం

## నేడు ఏపీ క్యాబినెట్ భేటీ వీటిపై కీలక చర్చ



**విజయవాడ,సెప్టెంబర్04:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈరోజు రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరగనుంది.ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి అభివృద్ధి, కొత్త పరిశ్రమల ఏర్పాటు, మరియు రాబోయే అసెంబ్లీ సమావేశాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు.అమరావతి అభివృద్ధిపై కీలక నిర్ణయాలు ఈ క్యాబినెట్ భేటీలో అమరావతి రాజధాని అభివృద్ధికి సంబంధించి ఇటీవల జరిగిన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు మరియు క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించనున్నారు.అలాగే,రాజధాని ప్రాంతంలో భూసేకరణ ప్రక్రియను ప్రారంభించేందుకు పాలనాపరమైన అనుమతులు మంజూరు చేయనున్నారు. ఇది అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది.పరిశ్రమల స్థాపన,అసెంబీసమావేశాలపై చర్చరాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ సమావేశంలో కొన్ని >>2

## సమ్మక్కసారక్క జాతర ఖ్యాతి ఖండాంతరాలకు

.రూ.236.2 కోట్ల మాస్టర్ ప్లాన్ వివరాలు

.శాశ్వత సదుపాయాలు, జనసమూహ నిర్వహణ ప్రణాళికలు

.ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు.

.గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



**హైదరాబాద్,సెప్టెంబర్04:** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు.శాశ్వత సదుపాయాలు, జనసమూహ నిర్వహణ ప్రణాళికలు భక్తుల సందర్శనార్థం సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను అవసరం తీర్చిదిద్దాల్సిన ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి >>2

## కామారెడ్డి జిల్లాలో నేడు సీఎం పర్యటన



**హైదరాబాద్,సెప్టెంబర్04:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు కామారెడ్డి జిల్లాలో పర్యటించి వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించనున్నారు.ఇటీవల కురిసినభారీ వర్షాలు మరియు వరదల కారణంగా జిల్లాలో భారీగా నష్టంవాటిల్లింది.పంటలు దెబ్బతినడంతో పాటు, అనేకగ్రామాలు నీటమునిగాయి. ఈ నేపథ్యంలో, సీఎం స్వయంగా పరిస్థితిని సమీక్షించి,బాధితులను పరామర్శించనున్నారు.వరద ప్రభావిత ప్రాంతాల పర్యటన సీఎం రేవంత్‌రెడ్డి ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 11:30 గంటలకు లింగంపేట మండలం మోతె గ్రామానికి చేరుకుంటారు.అక్కడవర్షాల కారణంగా నష్టపోయిన పంట పొలాలనుపరిశీలిస్తారు.రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటారు.ఆ తర్వాత, మధ్యాహ్నం 1:10 గంటలకు కామారెడ్డి పట్టణంలోని జీఆర్ కాలనీలో పర్యటించి వరద బాధితులను పరామర్శించి,వారికి ధైర్యం చెప్పనున్నారు. ప్రభుత్వం తరపున సహాయక చర్యల గురించి వారికి వివరించనున్నారు.అధికారులతో సమీక్ష పర్యటన అనంతరం,మధ్యాహ్నం 2:20గంటలకు కామారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు.ఈ సమావేశంలో,వరద సహాయకచర్యలు,పంట నష్టం అంచనాలు,మరియు పునరావాస కార్యక్రమాల పై అధికారుల నుండి వివరాలు సేకరిస్తారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు తగు సూచనలు ఇవ్వనున్నారు.ఈపర్యటనద్వారా క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకొని, త్వరితగతిన సహాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## ఆహార భద్రతను మెరుగుపరచడంలో సహకార సంఘాలు కీలకపాత్ర

**హైదరాబాద్(చిక్కడపల్లి),సెప్టెంబర్04:** దేశవ్యాప్తంగా ఉన్న సహకారసంఘాలు గ్రామీణ సమృద్ధిని పెంచడంలో,ఆహార భద్రతను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని కేంద్ర సహకార మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సిద్ధార్థ్ జైన్ అభిప్రాయపడ్డారు.బుధవారం సహకార తెలంగాణలో సహకార సంఘాల బలోపేతానికి నాబార్డ్ వర్క్షాప్ మంత్రిత్వశాఖ,భారత ప్రభుత్వం భాగస్వామ్యంతో హైదరాబాద్లో నిర్వహణ జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్),తెలంగాణ ప్రాంతీయ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ తెలంగాణ సహకార శాఖతో కలిసి"అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025" లోని సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి అంశంపై డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో"సహకార సంఘాల బలోపేతం" పై ప్రాంతీయ వర్క్ షాప్ జరిగింది.వ్యవసాయ పరపతి సంఘాలు సాంకేతికతను స్వీకరించడం ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ, రాష్ట్ర సహకార శాఖలు,ఎఫీసీఐ, ఆహారపౌర సరఫరా శాఖలు, రాష్ట్ర సహకార బ్యాంకులు, ఎస్ఐడీబీ, ఎస్ఎఫ్ఎబీ తెలంగాణ డీడీడీసీఎఫ్ నుండి సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సహకార సంఘాలు సమగ్రాభివృద్ధిని సాధించడంలో ముఖ్యభూమిక పోషిస్తున్నాయని ప్రశంసించారు.ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు సాంకేతికతను స్వీకరించడం ద్వారా గ్రామీణపట్టణ అంతరాలను తగ్గించాలని సూచించారు.అదే విధంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డు సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు క్షేత్రస్థాయిలో పర్యటించి కొత్త వ్యాపార ప్రణాళికలను సిద్ధం చేయడం, స్టార్టప్లతో అనుసంధానం కల్పించాలని సూచించారు. నాబార్డ్ చైర్మన్ శాజి కె.వి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో చేపట్టిన



కంప్యూటరీకరణ ప్రాజెక్టుకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని, ఇప్పటి వరకు 52,500కి పైగా సంఘాలకు డేఎండ్ ఆపరేషన్స్ పూర్తయ్యాయని, 9వేల సంఘాలు డైనమిక్ డేఎండ్ నిర్వహిస్తున్నాయి.పనితీరు మెరుగవడంతో పాటు పునరావృతం అలాగే 33వేలకు పైగా ఆడిట్లు ఇపిఎసిఎస్ సాఫ్ట్వేర్ పైగా సంభరాల చేశామని,అదనంగా 7,500కి ఇపిఏసిఎస్ ఓస్లీగాగుర్తించామన్నారు.రాష్ట్ర సహకార బ్యాంకులనుసహకారి సారథిప్లాట్ఫాంలో చేరి రైతులకు సులభమైన సేవలు అందించాలని సూచించారు.కంప్యూటరైజేషన్ ద్వారా ఏర్పడిన డిజిటల్ వేదిక సహకార సంఘాలకు వ్యాపార నమూనాలను విస్తరించడానికి, ఈమార్కెటింగ్ ప్రారంభించిడానికి, గ్రామీణ సమాజానికి డిజిటల్ సేవలు అందించడానికి దోహదం చేయడంతో పాటు వ్యాపార ప్రక్రియల పునర్వ్యవస్థీకరణ, ఉన్నతస్థాయి సహకార సంస్థలు కోర్ బ్యాంకింగ్ సిస్టమ్లతో సమీకరణ ద్వారా పనితీరు మెరుగవడంతో పాటు పునరావృతం తగ్గడంతో పాటు ఆర్థిక సమగ్రత పెరుగుతుందన్నారు. >>2



## తెలంగాణలో రేపు రేషన్ షాపుల బంద్ కు పిలుపు

**హైదరాబాద్,సెప్టెంబర్04:** ఎన్నికల్లో తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,అందుకు నిరసనగా రేపు (శుక్ర వారం) రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు బంద్‌కు పిలుపునిచ్చారు.దీంతో రేపురాష్ట్రంలోని అన్నిరేషన్ షాపులు మూతపడనున్నాయి.ఎన్నికల ముందు తమకు నెలకు రూ.5వేల గౌరవ వేతనం ఇస్తామని,కమీషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని,కానీ అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది.హెల్త్ కార్డుల కోసం డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినట్లుగా తమకు ఐదువేల గౌరవ వేతనం ఇవ్వాలని, అలాగే డీలర్ల కుటుంబాలకు హెల్త్కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.గత ఐదునెలలుగా కమీషన్ బకాయిలతో పాటు,గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించకపోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు. తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు రేపు రేషన్ షాపులను మూసివేస్తున్నామని, ప్రజలు తమకు సహకరించాలని సంఘం కోరుతున్నది.

## దుబ్బుల కళాకారులను ఆదుకుంటాం




**హైదరాబాద్,సెప్టెంబర్04:** దుబ్బులు కొలువు కళాకారులను ఆదుకుంటామని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సంక్షేమశాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్‌హామీఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా దుబ్బుల కొలువు కళాకారులుఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్రకమిటీ నాయకత్వంలో 50 మంది కళాకారులు మంత్రుల నివాసములో ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ను, రవీంద్రభారతిలో జూపల్లి కృష్ణారావు కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా మంత్రులు సానుకూలంగా స్పందించిన జూపల్లి కృష్ణారావు,భాషా,సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణతో మాట్లాడారు. వెంటనే గుర్తింపు కార్డులు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సాంస్కృతిక శాఖ అధికారులకు ఆదేశాలిచ్చారు. 600 మందికి 3 రోజులు వృత్తి నైపుణ్యత శిక్షణ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు లెల్లెల బాలకృష్ణ,సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జునగరి దుర్గయ్య బోయిరి శ్రీకాంత్, కార్యనిర్వాహణ అధ్యక్షులు జూనగరి గణేష్,మాటూరి సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6 వేల కుటుంబాలు దుబ్బుల కొలువు,మంత్రులు జూపల్లి కృష్ణారావు,అడ్లూలి లక్ష్మణ్కుమార్లను కలిసిన దుబ్బులు కొలువు కళాకారులు వృత్తిపై ఆధారపడి బతుకుతున్నారని,దుబ్బుల కళాకారులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, భాష సాంస్కృతికశాఖ నుండి గుర్తింపు కార్డులతో పాటు అర్హులైనవారికి ఇందిరమ్మఇండ్లు కట్టించి ఇవ్వాలని విజప్తిచేశారు. ప్రభుత్వం నుండి ఐడికార్డుల మంజూరు >>2

## హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీ రద్దు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్04:** దేశ ప్రజలకు శుభవార్త. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.హెల్త్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్‌లపై విధించే జీఎస్టీని పూర్తిగా రద్దు చేసింది. ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు ఎంతో ఊరట కలిగించనుంది. దీని వల్ల ఇకపై తక్కువ ధరకే హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలు లభించనున్నాయి. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్న నేపథ్యంలో, చాలామంది ప్రజలు ఇన్సూరెన్స్ తీసుకోవడానికి వెనుకాడతారు. జీఎస్టీ రద్దు నిర్ణయం వల్ల ఎక్కువమంది ప్రజలు ఇన్సూరెన్స్ తీసుకునే అవకాశం ఏర్పడింది.లగ్జరీ వస్తువులపై 40 జీఎస్టీ ఒకవైపు ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని రద్దు చేసిన జీఎస్టీ కౌన్సిల్, మరోవైపు లగ్జరీ వస్తువులపై జీఎస్టీని పెంచుతూ నిర్ణయం తీసుకుంది.లగ్జరీ వస్తువులపై ఏకంగా 40 జీఎస్టీ విధించాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఈ నిర్ణయం ధనికులకు, లగ్జరీ వస్తువులను వినియోగించే వారికి వర్తిస్తుంది. తద్వారా సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించి, ఉన్నత వర్గాల ప్రజల నుంచి అదనపు >>2

## ఈరోజు బంగారం, వెండి ధరలు




**హైదరాబాద్,సెప్టెంబర్03:** ముంబై, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కోల్కతాలోబంగారం, వెండిధరలు ఇవి.బుధవారం సాయంత్రం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణల తర్వాత దేశీయ వినియోగం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.దీనివల్ల ఈరోజు ఉదయంట్రేడింగ్ సెషన్‌లో బంగారం ధరలు 1శాతం కంటే ఎక్కువగాతగ్గాయి.ఎంసిఎక్స్ బంగారం అక్టోబర్ 3 కాంట్రాక్టులు ఉదయం 9:08 గంటలకు 1.24.తగ్గి 1,05,861 (10 గ్రాములకు) వద్ద ఉన్నాయి.ఎంసిఎక్స్ వెండి డిసెంబర్5 కాంట్రాక్టులు 1.58 పడిపోయి1,23,881 (కిలోకు) వద్ద ట్రేడ్ అయ్యాయి.గత 20 ఏళ్లలో (2005-2025) బంగారం ధరలుభారీగా పెరిగాయి.2005లో 10 గ్రాములు7,638 ఉండగా, 2025 నాటికి (జూన్ వరకు) >>2

## జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు!

**విజయవాడ,సెప్టెంబర్04:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికలు ముందుగానే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాధారణంగా 2026 ఏప్రిల్‌లో సర్పంచుల పదవీకాలం ముగియాల్సి ఉండగా, అంతకంటే మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పంచాయతీరాజ్ మరియు పురపాలక శాఖల కమిషనర్లకు ఒక లేఖ రాశారు.స్థానిక ఎన్నికల ప్రీషెడ్యూల్ ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ప్రీషెడ్యూల్ ప్రకారం, ఎన్నికల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. అక్టోబర్ 15వ తేదీలోగా వార్డుల విభజన ప్రక్రియను పూర్తి చేయాలని, నవంబర్ 30వ తేదీలోగా పోలింగ్ కేంద్రాలను సిద్ధంచేయాలనిఆదేశించారు.అలాగే,డిసెంబర్ 15వ తేదీలోపు రిజర్వేషన్ల ప్రక్రియను ఖరారు చేయాలని పేర్కొన్నారు.ఈ షెడ్యూల్ ప్రకారం,2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, అదే నెలలో ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.సకాలంలో ఎన్నికల నిర్వహణ ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం,ప్రజాస్వామ్య ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడం.స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికలు సకాలంలో జరగడం వల్ల గ్రామీణ మరియు పట్టణ స్థాయిలో పాలన వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుంది. ఈ ప్రీషెడ్యూల్ ద్వారా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని దశలను ముందస్తుగా సిద్ధం చేసుకోవడానికి అధికారులకు తగినంత సమయం లభిస్తుంది. దీనివల్ల ఎన్నికల ప్రక్రియ ఎలాంటి జాప్యం లేకుండా సాఫీగా సాగిపోతుంది.



## సోషల్ మీడియా లో ఫేక్ ప్రచారం కట్టడికి చట్టం తెస్తాం - చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబర్04:** సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై తీవ్రంగా స్పందించారు.నకిలీ వార్తల ద్వారా ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య అపనమ్మకాన్ని సృష్టించే ప్రయత్నాలను ఆయన ఖండించారు.ఈప్రచారాలకు అడ్డుకట్ట వేయడానికి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నకిలీ వార్తలపై సీఎంఆగ్రహంముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ వార్తల ప్రచారంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.హంద్రీనీ వాకాలువలో ప్రవాహం ఆగిపోయిందని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగబోతోందని నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని నిరంతరం ఎదుర్కోవాలా లేక ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టి పెట్టాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ నకిలీ వార్తలు సమాజంలో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.కట్టడికి చట్టం తప్పుడు ప్రచారం చేసేవారిని ఉద్దేశించి ఖబడ్డార్" అని హెచ్చరించారు.గతంలో మహిళల వ్యక్తిత్వ హననం జరిగిందని,ఆ తర్వాత రాజధానిపై కూడా తప్పుడు ప్రచారం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇకపై ఇలాంటి వాటిని కట్టడి చేసేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తామని ప్రకటించారు. పేటీఎం బ్యాచ్"అనిపిలుస్తూ,ఈ తప్పుడుప్రచారానికి పాల్పడేవారిని ఎవరూ కాపాడలేరని ఆయన స్పష్టం చేశారు.ఈ చట్టం ద్వారా నకిలీ వార్తలు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఆహార భద్రతను మెరుగుపరచడంలో సహకార సంఘాలు కీలకపాత్ర

>>గ్రామీణ ఆదాయాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు ఇదే సమయంలో 29వేల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో ధాన్య నిల్వ కేంద్రాల నిర్మాణం జరుగుతున్న గ్రేయిల్ స్టోరేజ్ ప్లాన్త్ రైతులకు మద్దతు ఇవ్వడంలో, మౌలిక సదుపాయాలు బలోపేతం చేయడంలో, గ్రామీణ ఆదాయాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. ఈ వర్క్షాప్ నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గోవర్ధన్ సింగ్ రావత్, నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ బి.ఉదయ్ భాస్కర్, నాబార్డ్ ప్రధాన కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్లు శ్రీ సంజయ్ గుప్తా, డా.సుమన్ కుమార్ పాల్గొన్నారు.ఈ వర్క్ షాప్ కొత్త మల్టీపర్పస్ ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీల (ఎంపిఏసిఎస్) స్థాపన, ఇప్పటికే ఉన్న పిఏసిఎస్, ఎంపిఏసిఎస్ కార్యకలాపాల విస్తరణ, రైతుల ఉత్పత్తిని కాపాడేందుకు ధాన్య నిల్వ సదుపాయాల నిర్మాణం వేగవంతం చేయడం, సంఘాల కంప్యూటరైజేషన్ ద్వారా పారదర్శకత ప్రభావిత్వం సాధించడం వంటి అంశాలపై చర్చించారు.

## దుబ్బుల కళాకారులను ఆదుకుంటాం

>>కోసం ఉచిత శిక్షణ తరగతులు కోసం లలిత కళాతోరణంలో శిక్షణ తరగతులకు ఏర్పాటు చేసి భవిష్యత్తులో ప్రతి దుబ్బుల కొలుపు కళాకారులను ఆదుకుంటామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కోశాధికారి బోగిరి,సదానందం,పెద్దపల్లి,కరీంనగర్,మంచిర్యాల,భూపాలపల్లి,ములుగు,అసిఫాబాద్ కొమురం బీమ్ జిల్లా అధ్యక్షులు గిరుగుల సమ్మయ్య,జునగారి లక్ష్మణ్,జునగరి నారాయణ,బోగిరి రమేష్,బోగిరి మనోహం, భామినీ రాజకుమార్, రాష్ట్ర నాయకులు బామిని పోచం, బోగిరి సంతోష్, బోగిరి లక్ష్మణ్ సొతకారి రవీందర్. సొతకారి సంపత్, లక్ష్మణ్, లడ్డు రాజ్ కుమార్, బోగిరి రాజు కుమార్, నాందేవ్, విక్రమ్, సొతాకారి అశోక్, బామ్మడ్ల పల్లి రాములు, బోయిరే వెంకటేష్, బామ్మడ్ల పల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీ రద్దు

>> ఆదాయాన్ని రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్ణయం ఆర్థిక వ్యవస్థలో అసమానతలను తగ్గించడంలో సహాయపడవచ్చు.ప్రజల స్పందన జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారు.ఆరోగ్య బీమా,జీవిత బీమా అనేది ప్రతి ఒక్కరికి అవసరమైనదిగా గుర్తిస్తూ,దానిపై జీఎస్టీని రద్దు చేయడం మంచి నిర్ణయమని అభిప్రాయపడుతున్నారు. లగ్జరీ వస్తువులపై పన్నులు పెంచడం వల్ల సాధారణ ప్రజలపై ఎలాంటి భారం పడదని, ఇది సమర్థవంతమైన పన్నుల విధానానికి ఉదాహరణ అని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతాయో, ఇన్సూరెన్స్ రంగంలో ఎలాంటి మార్పులకు దారితీస్తాయో వేచి చూడాలి.

## ఈరోజు బంగారం, వెండి ధరలు

>> 1,00,000 దాటాయి.20 ఏళ్లలో 16 సార్లు పాజిటివ్ రిటర్న్స్ ఇచ్చిన బంగారం ఈ ఏడాది కూడా 31 పెరిగి, 2025లో టాప్‌పర్ఫార్మింగ్ ఆస్తులలో ఒకటిగా నిలిచింది.ఇక వెండి కూడా బలంగా నిలిచింది. 2005లో కిలో ధరతో పోల్చితే 2025 నాటికి 668 పెరుగుదల సాధించింది.ఇండియన్ బులియన్ అసోసియేషన్ ప్రకారం సెప్టెంబర్ 4 ఉదయం 9:13 గంటలకు:24 క్యారెట్ బంగారం ధర:1,06,230 (10 గ్రాములకు)22 క్యారెట్ బంగారం ధర:97,524 (10 గ్రాములకు) వెండి ధర (999 ఫైన్):1,23,670 (కిలోకు).

## నేడు ఏపీ క్యాబినెట్ భేటీ వీటిపై కీలక చర్చ

>> పరిశ్రమలకు అనుమతులు ఇవ్వనున్నారు. రూ.53 వేల కోట్ల పెట్టుబడులు,83 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఈ పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే అవకాశం ఉంది.ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చనుంది. దీంతో పాటు,ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల షెడ్యూల్‌పై కూడా క్యాబినెట్ చర్చించి,తుది నిర్ణయం తీసుకోనుంది.

## సీబీఐ అధికారికంగా దర్యాప్తు ప్రారంభం

>> రాష్ట్ర పోలీసులు విచారణజరిపి కొందరు నిందితులను అరెస్టు చేసినప్పటికీ,బాధితుల కుటుంబం దర్యాప్తుపై అసంతృప్తి వ్యక్తం చేసింది.సుప్రీంకోర్టు జోక్యంవామనరావు తండ్రి గట్టు కిషన్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో,కోర్టు గత ఆగస్టు 12న కేసును సీబీఐకి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. తాజాగా సీబీఐ అధికారికంగా కేసు స్వీకరించడంతో దర్యాప్తు మళ్లీ పునఃప్రారంభమైంది.

## మీ కుటుంబ గొడవల్లోకి నన్ను లాగొద్దు.. సీఎం రేవంత్

>> చేస్తూ,గతంలో ఎంతోమందిని రాజకీయంగా అణచివేసి, అక్రమంగా జైళ్లకు పంపినవాళ్లే ఇప్పుడు ఒకరినొకరు కొడుతున్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని పోరాడుతున్నారు. చేసిన పాపం వృథా కాదు, తప్పకుండా అనుభవించాల్సిందే" అని రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతల మధ్య జరుగుతున్న విభేదాలు అవినీతి ద్వారా సంపాదించిన సొమ్ము పంచుకోవడంలో తలెత్తినవేనని ఆయన ఆరోపించారు.రాష్ట్ర రాజకీయాల్లో క్రమంగా బీఆర్ఎస్ పార్టీ బలహీనపడుతోందని రేవంత్ వ్యాఖ్యలు సూచించాయి. కేసీఆర్ కుటుంబం ఆధిపత్యం ఉన్న ఆ పార్టీలో ఇప్పుడు లోతైన విభేదాలు బయల్పడుతున్నాయని ఆయన సూచించారు.ప్రజల సేవకే రాజకీయాలు ఉండాలి. కానీ బీఆర్ఎస్‌లో అవినీతి,అక్రమాలే రాజ్యమేలుతున్నాయి.అందుకే ఆపార్టీ కూలిపోతోంది" అని సీఎం వ్యాఖ్యానించారు.

## సమ్మక్కసారక్క జాతర ఖ్యాతి ఖండాంతరాలకు

>> రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు.రూ.236.2 కోట్ల మాస్టర్ ప్లాన్ వివరాలు మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం మేడారం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్లు రూపకల్పన చేయాలని, ఫ్యూరిఫైడ్ వాటర్ అందించాలని మంత్రి సురేఖ సూచించారు. బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అల్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ వెహికల్స్ ను వినియోగించుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజిమెంట్‌కు ఏఐ ఎనేబుల్డ్ కెమేరాలను ఉపయోగించాలని, సేవా పద్ధతిన భక్తులను మ్యాన్ పవర్ వినియోగించుకోవాలన్నారు. వనజాతర వస్తున్న తరుణంలో దారిపొంటి ఉన్న టెంపుల్స్ ను కూడా అవసరమైన మేరకు అలంకరణ చేయాలన్నారు. ఈ క్రమంలో భక్తులు ఆయా టెంపుల్లను దర్శించుకుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జాతర వెళ్ళే దారి ఇందిరా మహిళా క్యాంటీన్ల ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్నారు.సమ్మక్కసారక్క జాతర ఖ్యాతి ఖండాంతరాలకు అవసరమైతే అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను వివిధ ప్రదేశాల్లో ఉపయోగించుకొని తగు సేవలు భక్తులకు అందజేయాలన్నారు. జాతర విజయ వంతం రహదారులపై ఆధారపడి ఉంటుందని అందుకే, మేడారం ఊరట్టం, మేడారం కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్న వివరాలు మంత్రులకు అధికారులు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో అవసరమైతే మరొకసారి రివ్యూ చేయాలని మంత్రులు నిర్ణయించారు. సమ్మక్క సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్వం నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా దాన్ని క్రమబద్ధీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ వరకు ఎంతమేరకు వర్కులు పూర్తవుతాయో చెప్పాలని అన్నారు. మాస్టర్ ప్లాన్‌లో మొత్తం రెండు ఫేజులుగా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు. గతం కంటే ఈ సారి చాలా ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో, ఎండోమెంటు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు మంత్రులకు వివరించారు. మొత్తం రూ.236.2 కోట్లతో మాస్టర్ రూపొందించగా, గద్దెల అభివృద్ధికి రూ.58.2 కోట్లు, గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ.6.8 కోట్లు, జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ.39 కోట్లు, భక్తుల ఆకామిడేషన్ నిమిత్తం రూ.50 కోట్లు, రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ.52.5 కోట్లు, మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనున్నారు.

## గర్భిణీలు అవకాడో తినొచ్చా లేదా తెలుసుకుందాం

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు.శాశ్వత సదుపాయాలు, జనసమూహ నిర్వహణ ప్రణాళికలు భక్తుల సందర్శనార్థం సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు .

# భారత్,చైనాల విషయం లో ట్రంప్ కు పుతిన్ వార్నింగ్




**న్యూఢిల్లీ,సెప్టెంబర్03:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండవసారి ప్రమాణస్వీకారం చేసినరోజున విప్లవాత్మక నిర్ణయాలను తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా అధిక సుంకాలతో ప్రపంచదేశాలను గడగడలాడిస్తున్నారు. పలు దేశాలతో శత్రుత్వాన్ని కొనితెచ్చుకుంటున్నారు. విదేశీవిధానంలో మొండిగా ప్రవర్తిస్తున్న ట్రంపు ఎప్పటికప్పుడు భారత్,చైనా, రష్యా వంటి దేశాలు హెచ్చరికలు చేస్తున్నా ట్రంప్ నిర్ణయాల్లో మార్పు ఉండడం లేదు.వలసవాదులపై ఉక్కుపాదాన్ని మోపారు. భారతీయులను టార్గెట్గా తీసుకుని, వీసాలో కఠిన నియమాలను పెట్టారు. ఇక టారిఫ్ల విషయంలో భారత్ ను పలుమార్లు ట్రంప్ హెచ్చరించారు. అయినా భారత్ ట్రంప్ హెచ్చరికల్ని ఖాతరుచేయకుండా చైనా,రష్యాలతో స్నేహబంధాలను పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నది. ఇందులో భాగంగా ఇటీవల ప్రధానమంత్రి మోదీ చైనా,జపాన్ దేశాలను పర్యటించారు.మిలిటరీ పెరేడ్లో పాల్గొన్న పుతిన్ చైనాలో జరుగుతున్న మిలిటరీ పెరేడ్,ఎస్సీవో సదస్సులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ చైనాలో పర్యటిస్తున్నారు. పుతిన్ మోదీతో పాటు పాకిస్తాన్, ఉత్తర కొరియా అధినేతలతో సమావేశం అయ్యారు. దీన్ని జీర్ణించుకోలేని ట్రంప్ అమెరికాకు వ్యతిరేకంగా ఈ సమావేశం జరుగుతున్నదని తన అక్కసును వెళ్లగక్కారు.దీంతో అమెరికా తీరుపై పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆసియాలో రెండు అతిపెద్ద శక్తులను అణగదొక్కేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారని పుతిన్ ఆరోపించారు. ఆరెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను చెడగొట్టే విధంగా మాట్లాడుతున్నారని, ఇది ట్రంప్ కు ఎంతమాత్రం మంచిది కాదని హెచ్చరించారు. అది వారి రాజకీయ జీవితానికే ముప్పని అన్నారు.చైనా, భారత్ రెండూ బలమైన ఆర్థిక వ్యవస్థలున్న దేశాలని.. వాటికి ప్రత్యేకమైన రాజకీయ వ్యవస్థలు, చట్టాలున్నాయి. టారిఫ్ లపేరుతో వారిని ఇబ్బందులు పెడితే తిరగబడతారని చెప్పారు. ఇప్పటికే సుంకాల పేరుతో చాలా టార్చర్ చేశారు. ఇక ఇక్కడితో అన్నీ ఆపేస్తే మంచిదని పుతిన్ హితవుపలికారు. చైనా, భారత్ లను అణగదొక్కేలా ట్రంప్ మాట్లాడ్డం సరైనది కాదన్నారు. భాగస్వాములతో మాట్లాడేటప్పుడు సరైన పదాలు ఉపయోగించాలి. పరస్పరగౌరవాలు నిలుపుకోవాలని సూచించారు. దేశాలమధ్య స్నేహసంబంధాలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆశాభావాన్ని పుతిన్ వ్యక్తం చేశారు.మీ నోటిని అదుపులో పెట్టుకోండి: పుతిన్ భారత్ పై ఇటీవల అమెరికాకు చెందిన కొంతమంది నేతలు, అధికారులు నోరు పారేసుకుంటున్నారు.ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ గొడవలు సృష్టించాలని చూస్తున్నారని, దీనికి ట్రంప్ వంత పాడడం బాధాకరమని పుతిన్ అన్నారు. అమెరికా అధ్యక్షుడి ఆర్థిక సలహాదారు పీటర్ నవారో భారతదేశంపై తీవ్ర విమర్శలుచేశారు. భారతదేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం లాభాపేక్ష కోసమేనని అన్నారు. భారతదేశ బ్రాహ్మణులు మిగిలిన భారత ప్రజల ఖర్చుతో లాభాలు పొందుతున్నారు.ఇది తక్షణమే ఆపాలని భారత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గతంలో కూడా ఆయన భారత్ పై ఇలాంటి ఆరోపణలు చేశారు.భారత చమురు శుద్ధి కర్మాగారాలు రష్యా నుంచి చౌకగా చమురు కొని దాన్ని శుద్ధి చేసి అధిక ధరలకు అంతర్జాతీయ మార్కెట్లో అమ్ముతున్నారు.ఈ లాభాలు రష్యాకు యుద్ధానికి నిధులుసమకూర్చడానికి ఉపయోగపడుతున్నాయి.ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ పరోక్షంగా నిధులు సమకూర్చడ్ల ఈయుద్ధం మోదీయుద్ధంగా మారిందని నవారో ఆరోపించారు.

# డిగ్రీ ఉన్నవారికే శ్రీవారిసే!



**తిరుమల,సెప్టెంబర్04:**తిరుమల: ధార్మికసంస్థ తిరుమలలోని అన్ని విభాగాల్లో భక్తులకు ఇతోదిక సేవలం దిస్తున్న శ్రీవారిసేవకులు మరింత మెరుగైన సేవలందించే దిశగా శిక్షణ ఇస్తామని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. శ్రీవారిసేవ చేయాలనుకునే వారికి కనీసం డిగ్రీ విద్యార్హతగా నిర్ణయించామని, వారికి తిరుమలలో మూడ రోజులు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. ఒకరోజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలమేరకు తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రి, బర్డ్, ఆయుర్వేద ఆస్పత్రుల్లో వైద్యసేవలకు వాలంటరీ సర్వీసెస్ను అమలు చేయనున్నట్లు చైర్మన్ నాయుడు వెల్లడించారు. బుధవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒశ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, సివిఎసీ మురళీకృష్ణ, సిపిఆర్ ఒ డాక్టర్ తలారి రవితో కలసి చైర్మన్ మీడియాతో మాట్లాడారు. శ్రీవారిసేవ ప్రారంభించి 25 సంవత్సరాలు కావస్తోందన్నారు. దాదాపు 17లక్షలమంది శ్రీవారి సేవకులు స్వచ్ఛందంగా శ్రీవారిసేవలో పాల్గొన్నారన్నారు. రోజుకు 3,500మంది వరకు సేవకులు సేవలందిస్తున్నారని తెలిపారు.భక్తులకు మెరుగైన సేవలు, ఆహార సదుపాయాలు ప్రతిరోజూ శ్రీవారి దర్శనార్థం లక్షమంది వరకు భక్తులు వస్తున్నారని, వారికి అన్నిచోట్ల ఇతోధిక సేవలందించేందుకు శ్రీవారిసేవకులు సేవలందిస్తున్నారన్నారు. భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా సేవలకు శిక్షణనివ్వాలని నిర్ణయించామన్నారు. తిరుమలలో భక్తులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించేందుకు క్యాంటీన్ల నిర్వహణ బ్రాండెడ్ హోటళ్లకు అప్పగించడం జరిగిందన్నారు. ఆదాయం ముఖ్యంకాదని, భక్తులకు సరసమైన ధరలకు ఆహారం అందించాలనే ధరల నియంత్రణ చేశామన్నారు.కొందరు పనిగట్టుకుని టెండర్లపై ఆరోపణలు చేస్తున్నారని, అలాంటివేమీ పట్టించుకోమన్నారు. కొన్ని నియమనిబంధనలు పెట్టామని, ప్రణాళికా బద్ధంగా టెండర్లు పిలిచామన్నారు. టెండర్ ప్రక్రియ మొత్తం వీడియో రికార్డు చేశామన్నారు.డిగ్రీ ఉన్నవారికే శ్రీవారిసే!క్యాంటీన్ల టెండర్లు, లడ్డూల నాణ్యత టిటిడి ఇఒ జె. శ్యామలరావు మాట్లాడుతూ భక్తులకు తిరుమలలో మరింత రుచికరమైన, నాణ్యమైన పరిశుభ్ర ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో దేశంలోని ప్రముఖ ఆహార పదార్థాల తయారీ సంస్థలు టెండర్లలో పాల్గొనే అవకాశాన్ని టిటిడి కల్పించిందన్నారు. ఆన్లైన్లో ప్రముఖ సంస్థల నుండి టెండర్లు ఆహ్వానించడం ద్వారా బిగ్ క్యాంటీన్లను కేటాయించడం జరిగిందన్నారు. జనతా క్యాంటీన్లకు ముందుగానే లైసెన్స్ రుసుం నిర్ణయించి లాటరీ విధానంలో ఇఒఐ బిడ్డింగ్ ప్రక్రియద్వారా జనతా క్యాంటీన్లను కేటాయించడం జరిగిందని ఇఒ తెలిపారు. టిటిడి నిబంధనల మేరకు దరఖాస్తులను పదిసంస్థలకు కేటాయించడం జరిగిందన్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ శ్రీవారి అన్నప్రసాదాల నాణ్యత పెరగడంతో లక్షమందికి పైగా భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారన్నారు.లడ్డూల ముడిపదార్థాలు నాణ్యతగా ఉన్నవి, నాణ్యత నెయ్యి వినియోగించడం వల్ల లడ్డూలు రుచికరంగా విథరణ చేస్తున్నామన్నారు.రోజుకు 4లక్షలు లడ్డూలు తయారవుతుంటే 4లక్షలు అమ్ముడవుతున్నాయని,లడ్డూలు భక్తులు కొనుగోలు చేస్తున్నారన్నారు. క్యాంటీన్ల టెండర్ల విషయంలో ఇప్పటివరకు ఒక పాలసీ విధానం లేకపోవడం వల్ల కొన్ని తప్పులు జరిగాయన్నారు. ధరల నియంత్రణతో బాటు నాణ్యత ముఖ్యమన్నారు.

# ఎక్సైజ్ లో పెరుగుతున్న శిక్షలు




**హైదరాబాద్,సెప్టెంబర్04:** కేసుల నమోదు శిక్షలు పడడమే ప్రమాణికం. కేసులు నమోదు చేయడమే కాదు.. నమోదు చేసిన కేసుల్లోని నిందితులకు శిక్షలు ఎంత మందికి పడుతున్నాయని అనేదే అసలైన ప్రశ్న. కేసులనమోదు చేసే పవర్ లాండ్‌ఆర్డర్ నిర్వహించే పోలీస్ శాఖకు, ఎన్డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్) తోపాటు నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్, నాటుసారా తయారీ అమ్మకాలు, కల్తీ మద్యం తయారీపై కేసులు నమోదు చేసే అధికారం అవకాశం ఎక్సైజ్ శాఖకు ఉంది.ఈ రెండు శాఖలు నమోదు చేసే కేసుల పంచానామా, చార్జీషీట్, సాక్షయుల వాగ్మూలాలు కేసుల్లో శిక్షలు పడడానికి ప్రధాన పాత్ర పోషిస్తాయి. నిన్న మొన్నటి వరకు మర్డర్, మానభంగం, దొంగతనం, చీటింగ్ని పలువురు నిందితులకు శిక్షలు పడడం, వినడం, చూడడం జరిగింది.న్యాయమూర్తులు విధిస్తూ వస్తున్న తీర్పులతో కాని ఈ మధ్య ఎక్సైజ్ శాఖ పరిధిలో నమోదు అవుతున్న కేసుల్లో కూడ నిందితులకు పదేళ్లు, ఐదేళ్ల జైలు శిక్షలు, రూ.లక్ష,రూ.50 వేల జరిమానాలు న్యాయమూర్తులు విధిస్తూ వస్తున్న తీర్పులతో ఎక్సైజ్ శాఖ సిబ్బందిలో ఆత్మ స్థైర్యం పెరిగింది.ఎక్సైజ్శాఖ సిబ్బందికి పోలీస్ శిక్షణ.ఎక్సైజ్ శాఖ అంటే అమ్మకాలు, కల్తీ మద్యాన్ని అరికట్టడంపైనే ఎక్కువ దాష్టి పెట్టె వారు. కాని తెలంగాణలో కొత్త ప్రభుత్వం రావడం, గంజాయి, డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో పోలీసులతోపాటు ఎక్సైజ్ శాఖ గంజాయి,డ్రగ్స్ ను పట్టుకోవడంపై దాష్టి సారించారు.ఎన్డీపీఎస్ చట్టంపై అవగహన కోసం ఇదే సమయంలో కేంద్రప్రభుత్వం 2021లో ఎన్డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రోపిక్ సబ్ స్టాన్సెస్) కొత్త చట్టం తీసుకురావడం జరిగింది. ఎన్డీపీఎస్ చట్టం పై అవగహన కోసం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరి కిరణ్, ఎన్ఫోర్మెంట్ డెరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి టీజీ న్యాబ్ పర్య వేక్షణలో పోలీస్ అకాడమీలో ఎక్సైజ్శాఖకు సంబంధించిన 1190 మందికి కానిస్టేబుల్ నుంచి అన్ని స్థాయి అధికారులకు శిక్షణ ఇప్పించారు.ఎన్డీఎస్ శిక్షణతోపాటు చార్జీషీట్లోతీసుకోవాల్సి నజాగ్రత్తలు,పంచానామాలోరాసేసమయంలో,ప్రభుత ఉద్యోగులను సాక్షులగా ఎ చేర్చడం వంటి వాటిపై ఎక్సైజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.శిక్షణ తీసుకున్న ఎక్సైజ్ యంత్రాంగంగంజాయి,డ్రగ్స్,ఆల్ఫోజోలం లాంటి మత్తు పదార్థాల కేసులో చాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉండడంతో ఎక్సైజ్ శాఖ కేసుల్లో శిక్షలు పడుతున్నాయని ఎక్సైజ్ అధికారులు అభిప్రాయపడుతున్నారు. మంత్రిత్వశాఖ సమాచారం మేరకు దేశంలో ఎన్డీపీఎస్ కేసులు నమోదు.. 2022 ఎన్సీఆర్ ( నేషనల్ క్రైమ్ రికార్డు బూర్యో) కేంద్ర హోం మంత్రిత్వశాఖ సమాచారం మేరకు దేశంలో ఎన్డీపీఎస్ చట్టం కేరళలో 22,619 కేసులు, మహారాష్ట్రలో 13,830, పంజాబ్లో 12,442 365 మద్యా ఉత్తర ప్రదేశ్లో 11,541, తమిళనాడ్లో 10,385, ఏపీలో 1391, తెలంగాణలో 1279 కేసులు నమ్మోదైనట్లు రికార్డులు చెపుతున్నాయి.పంజాబ్లో 132, ఉత్తర ప్రదేశ్లో 2925, ఏపీలో 325, తెలంగాణలో 2689, హర్యానాలో 1189 మందికి శిక్షలు పడినట్లు రికార్డులు చెపుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ 2014లో ఏర్పడింది. తెలంగాణలో ఏర్పడిన అనంతరం రెండుమూడేళ్ల పాలసీల మార్పులకు సమయం పోయింది. మరో రెండేళ్ల కరోనాతో అన్ని రకాల కేసులు స్తంభించి పోయాయి.

## కొండల మధ్యలో నీరు మహమ్మారి గుప్పిట్లో ఓ గ్రామం విలవిల

**గుంటూరు,సెప్టెంబర్04:**కూలీనాలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బడుగుజీవుల పాలిట అంతుచిక్కని మహమ్మారి వెంటాడుతోంది. అయిదు నెలల క్రితం ఆనందంతో జీవనం సాగిస్తున్న ఆ ప్రజానీకం ఒక్కసారిగా కబళిస్తున్న ఈ వింత మహమ్మారితో ఒక్క సారిగా కకావికలమైంది. కొండ రాళ్లు కొట్టుకుని, రెక్కలు పిండి చేసి పూట గడిపూ ఆ కుటుంబాలను ఈ మహమ్మారి 5 నెలలుగా వెంటాడుతూ తీరని మిగులుస్తోంది. ఏ మాయదారి జబ్బో కానీ.తెలుసుకునే లోపే ఆ బడుగు జీవుల్లో 28 మంది మృత్యువాత పడటం కలచివేస్తోంది. బతుకుజీవుడా.అంటూ ఆ ప్రజలు ఇపుడు భయాం దోళనలకు గురవుతూ రాష్ట్ర ప్రభుత్వ వైద్యసాయం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.తురకపాలెం గ్రామంలో విషాదం అయిదు నెలలుగా బతుకులు జీవచ్ఛవాలతో మారిపోతున్న గుంటూరు జిల్లా తురకపాలెం గ్రామ ప్రజలు ఈ మహమ్మారి బారిన పడుతూ అసులు బారుతు న్నారు. ఒకరెంట ఒకరు మృత్యుఒడిలోకి చేరుతుండటంతో రేపు ఎవరో అంటూ విషాధ ఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళితే.గుంటూరు రూరల్ మండలం పరిధిలోని తురకపాలెంలో అంతుచిక్కని మహమ్మారి వ్యాధి వెంటాడుతోంది.అయిదు నెలల్లోనే.28 మంది మృత్యుబారిన పడ్డారు. దీంతో నిత్యం ఆ గ్రామంలో భయం నీడ వెంటాడుతోంది. వైద్య రంగానికి కూడా సవాల్గా మారిన ఈ మహమ్మారి వ్యాధి కనుగొనులోపే మరెంతమంది ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందో.. అంటూ భయాందోళనకు గురవుతున్నారు.వ్యాధి లక్షణాలు మరియు జాగ్రత్తలుకొంత కాలం క్రితం అస్వస్థతకు గురైన ఇద్దరు వ్యక్తుల నుంచి రక్తపరీక్షలు చేయగా,వారికి ఇన్ఫెక్షన్ మెలియాయి దోసిస్.అనే భయంకరమైన వ్యాధి సోకినట్టు తొలుత గుర్తించారు. కలుషితమైన నేల, నీటితో చర్మగాయాల ద్వారా గాలిలో వచ్చే కణాలను పీల్చటం ద్వారా ఈ వ్యాధి సంక్రమిచ్చవచ్చు. కలు ప్రజలు ఈ వ్యాధి భారిన పడినట్టు వైద్యాధికారులు భావిస్తున్నారు.అరుదుగా ఉన్నప్పటికీ శరీర ద్రవాలతో బహిరంగ గాయాలతో ప్రత్యక్ష సంబంధం ద్వారా మిలిలోయి డ్రోసిస్ ప్రజల మధ్య వ్యాపిస్తునందని అంటున్నారు.ఈ మహమ్మారి సుమారు అయిదు నెలలుగా గ్రామ ప్రజలను వేధిస్తోంది.కలుషిత నేల, నీరు, చర్మగాయాల ద్వారా గాలి కణాలు పీల్చడం మరియు శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం వల్ల వ్యాపిస్తుంది.



## 16 ఏళ్ల లోపు పిల్లలకు ఎనర్జీ డ్రింక్స్ బ్యాన్ ప్రపోజల్


**లండన్,సెప్టెంబర్04:** ఇంగ్లండ్ ప్రభుత్వం పిల్లల ఆరోగ్యాన్ని రక్షి ంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.16ఏళ్లలోపు వారికి రెడ్‌బుల్, మాన్‌స్టర్, ప్రైమ్ వంటి అధిక కెఫిన్ ఉన్న ఎనర్జీ డ్రింక్స్ అమ్మకాలపై పూర్తి నిషేధం విధించేందుకు కొత్త చట్టం తీసుకురానుంది. ఈ నిబంధనదుకాణాలు, రెస్టారెంట్లు, కేఫ్‌లు, వెండింగ్ మెషీన్లు, ఆన్‌లైన్ వేదికలకు వర్తిస్తుంది.ఎనర్జీ డ్రింక్స్ తో ఆరోగ్య సమస్యలు ఆరోగ్య నిపుణులు ఎనర్జీ డ్రింక్స్ లోని అధిక కెఫిన్‌వల్ల పిల్లల్లో తీవ్రమైన తలనొప్పి, నిద్రలేమి,గుండె వేగంగా కొట్టుకోవడం,అసాధారణ హృదయ స్పందనలు, కొన్నిసార్లు మూర్ఛలు వంటి సమస్యలు వస్తున్నాయని హెచ్చరిస్తున్నారు. కొన్ని ఎనర్జీ డ్రింక్స్ లో రెండు కప్పుల కాఫీ కంటే ఎక్కువ కెఫిన్ ఉండటం ఆందోళనకలిగిస్తోంది.యూకేలో సుమారు మూడోవంతు పిల్లలు (33)ప్రతివారం ఈ డ్రింక్స్ సేవిస్తున్నట్లు అంచనా.ప్రభుత్వం మరియు నిపుణుల స్పందన ఆరోగ్య, సామాజిక సంరక్షణ కార్యదర్శి వెస్ స్ట్రీటింగ్ ఈ చర్యలు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పిల్లల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తీసుకుంటున్నామని తెలిపారు.ఈపానీయాలు పిల్లల ఆరోగ్యం,ఏకాగ్రత,చదువు పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి"అని ఆయన వివరించారు. చట్టం అమలుకు ముందు 12వారాల పాటు ఆరోగ్య,విద్యానిపుణులు,ప్రజలు,తయారీదారుల నుంచిఅభిప్రాయాలు సేకరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ప్రముఖ చెఫ్ జామీ ఆలివర్ఈడ్రింక్స్ నుప్రమాదకరమని, ఉదయాన్నే వీటిని తాగిన పిల్లలు స్కూళ్లలో అదుపు లేకుండాప్రవర్తిస్తున్నారనిహెచ్చరించారు.

## ఆన్‌లైన్ గేమ్‌ల వ్యసనం: జగిత్యాలలో విషాదం

**హైదరాబాద్,సెప్టెంబర్04:**జగిత్యాల జిల్లాలోని లింగంపేటకు చెందిన 15 ఏళ్ల విష్ణువర్ధన్ అనే 9వ తరగతి విద్యార్థి ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసయ్యాడు.ఈ విషయంపై తల్లి మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తరచుగా ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతున్న విష్ణువర్ధన్‌ను ఇటీవల అతని తల్లి మందలించింది. దీంతో క్షణికావేశంలో అతను ఈదారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇటీవల కాలంలో చాలామంది విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్‌లకు వ్యసనపరులైపోతున్నారు. ఈ వ్యసనం వారి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.



# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు 23న అంకురార్పణ



**తిరుమల,సెప్టెంబర్04:**సాక్షాత్తు శ్రీమహావిష్ణువు రూపమైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఆ బ్రహ్మదేవుడే విచ్చేసి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఈనెల 23వతేదీ మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరగనుంది. ఆరోజు సాయంత్రం నిత్యకైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7 గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సేనాధిపతి ఆలయం నుండి వెలుపలకు వచ్చి నాలుగు మాఢవీధుల్లో ఊరేగుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అంకురార్పణం శాస్త్రోక్త విధానం వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం, బీజావాహనం ముఖ్యమైనవి. ఏదైనా ఉత్సవం నిర్వహించేముందు అదిఅత్యంత విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. 23వ తేదీ రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు సేనాధిపతిని వసంతమండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహిస్తారు. ఆ తరువాత పవిత్రమండపంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగాచేపడతారు. తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు 23న అంకురార్పణ అంకురార్పణం ఆధ్యాత్మిక ప్రాధాన్యం భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి సుగంధద్రవ్యాలను నాటుతారు. నవధాన్యాలకు మొలకలొచ్చే వరకునీరుపోస్తారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కావున దీనికి అంకురార్పణం" అనే పేరు వచ్చింది.

## సముద్రంలో మునిగిపోయిన లగ్జరీ నౌక



**తుర్కియే,సెప్టెంబర్04:** తుర్కియే లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ప్రారంభించిన నిమిషాల్లోనే ఓలగ్జరీ నౌకసముద్రంలోమునిగిపోయింది. ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన జోంగుల్డక్ తీరంలో ఈఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబందించిన వీడియో ప్రస్తుతం వైరల్అవుతోంది. దాదాపు 1 మిలియన్ డాలర్లతో ఈ లగ్జరీ నౌకను నిర్మించారు. దీని ఖరీదు భారత కరెన్సీలో దాదాపు 8.74 కోట్లన్నమాట. 24 మీటర్ల పొడవున్న ఈ లగ్జరీ నౌకకు డోల్స్ వెంటో అని పేరు పెట్టారు. తుర్కియేలోని మెడ్ యిల్మాజ్ షిప్‌యార్డ్‌లో మంగళవారం ఈ నౌక్‌ను గ్రాండ్‌గా ప్రారంభించారు. కొంత మంది ప్రయాణికులు, సిబ్బందితో నౌక సముద్రంలో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. అయితే, ప్రారంభమైన 15 నిమిషాలకే ఈ నౌక సముద్రంలో మునిగిపోయింది. ఊహించని ఈ ఘటనతో భయాందోళనకు గురైన ప్రయాణికులు,సిబ్బంది వెంటనే సముద్రంలోకి దూకేశారు. అనంతరం సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. సముద్రంలో మునిగిపోయిన లగ్జరీ నౌక యజమాని, కెప్టెన్ కూడా సముద్రంలో దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ ఘటనలో ఆ నౌకలోని వారందరూ సురక్షితంగా బయటపడినట్లు నిర్వాహకులు తెలిపారు. అయితే, ఈ ప్రమాదానికి గలకారణాలు మాత్రం తెలియరాలేదు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. నౌక మునిగిపోతున్న దృశ్యాలు అక్కడే ఒడ్డున ఉన్న కొందరు తమ కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పోస్టు చేయగా. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది.

## టీటీడీకి శశి విద్యాసంస్థలు రూ.కోటి విరాళం


**తిరుమల,సెప్టెంబర్04:**తిరుమల శ్రీవారిఆలయం దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అత్యంత పవిత్రమైన తీర్థక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ప్రతి రోజూ వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి,తమ కోరికలు తీర్చుకోవాలని ప్రార్థించడానికి ఇక్కడకు తరలివస్తారు. ఆరాధనతో పాటుభక్తులు తమఆర్థిక స్థోమతలకు అనుగుణంగా స్వామివారికి కానుకలు సమర్పిస్తారు. హుండీలో డబ్బులు, బంగారం, వెండి వంటివి వేయడం సాధారణం. అయితే కొందరు భక్తులు టీటీడీ ఆధ్వర్యంలో నడిచేపలు ట్రస్టులకువిరాళాలు ఇచ్చి సమాజానికి కూడా ఉపయోగపడేలా తమ దాతృత్వాన్ని చాటుకుంటారు. ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు అందజేశారు ట్రస్టులకు వచ్చే విరాళాలు చిన్నమొత్తాల నుంచికోట్ల రూపాయల వరకు ఉంటాయి. వీటిని టీటీడీ వివిధ సేవా కార్యక్రమాలకు వినియోగిస్తుంది. తాజాగా ఒక భక్తుడు తిరుమల శ్రీవారికి భారీ విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ముఖ్యంగా పేదల కోసం,ప్రాణాలను కాపాడే సేవకోసంఅందించడం విశేషం. ఈ విరాళం ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు అందజేశారు. ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన రోగులకు ఉచితవైద్యం అందజేస్తారు. గుండె శస్త్రచికిత్సలు, కిడ్నీ డయాలసిస్, అవయవ మార్పిడి వంటి ఖరీదైన వైద్య సేవలను కూడా ఈ ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తారు. విరాళం అందజేసిన దాత రవికుమార్ దంపతులను టీటీడీ ఛైర్మన్ అభినందించారు. అలాగే బుధవారం టీటీడీకి ఖరీదైన ఎలక్ట్రిక్ బస్సు విరాళంగా అందజేశారు.

# నాకు అవకాశాలు రాకుండా చేసారు



**టాలీవుడ్,సెప్టెంబర్04:**సినిమా హీరోయిన్స్ మాత్రమే కాదు,యాంకర్స్ కూడా తెలుగు ప్రేక్షకుల మనసులను గెలుచుకోవడంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. వేదికపైకి వచ్చి సొంతమాటలతో,సొగసైన హావభావాలతో ప్రేక్షకులను అలరించే యాంకర్స్ రాణిస్తున్న తీరు నిజంగా విశేషం. బుల్లితెరపై ఈ తరహా స్టార్ యాంకర్స్‌లో ఎప్పటికీ ముందుగాగుర్తుకువచ్చేది సుమ కనకాల. ఆమె తన చమత్కారాలతో, అందరిని ఆకట్టుకునే తీరుతో టెలివిజన్‌లో రాజ్యమేలుతోంది. అలాగే అనసూయ, రష్మీ, శ్రీముఖి వంటి యాంకర్స్ కూడా ప్రస్తుతంవిపరీతమైన ఆదరణను సొంతం చేసుకున్నారు. అయితే ఈ తరానికి ముందే ఒక అద్భుతమైన యాంకర్ టెలివిజన్ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసింది. ఆమె ఎవరోకాదు–ఉదయభాను. టెలివిజన్ ప్రపంచంలోఉదయభాను పేరు చెప్పగానే ఆ సమయానికే ప్రేక్షకుల కళ్లముందుఉత్సాహంగా, అందంగా, తన మాటలతో వేదికను కదిలించే ఓ ఉల్లాసమైన వ్యక్తిత్వం ప్రత్యక్షమవుతుంది. ఒకప్పుడు ఆమె పేరు తెలుగు టెలివిజన్ ప్రపంచంలో అగ్రగణ్యంగా నిలిచింది. ప్రముఖ చానల్‌లో ప్రసారమైన హృదయాంజలి" అనే కార్యక్రమంతో ఉదయభాను యాంకర్‌గా తన ప్రయాణాన్ని మొదలు పెట్టింది. మొదటి షోతోనే గలగలా మాట్లాడుతూ ప్రేక్షకులను అలరించింది. తక్కువ సమయంలోనే టెలివిజన్ అభిమానులకు ఎంతో చేరువైంది. యాంకర్ కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఇక యాంకర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె ఆతర్వాత చాలా కార్యక్రమాలకు యాంకర్‌గా చేసి పాపులర్ అయ్యింది. వన్స్ మోర్ ప్లీజ్, సాహసం చేయరా డింబకా,డ్యాన్స్ బేబీ డ్యాన్స్, రేలారే రే రేలా, ఢీ రియాలిటీ డ్యాన్స్ షో, జాణవులే నెరజాణవులే, పిల్లలు పిడుగులు ఇలా చాలా పాపులర్ షోల్లో యాంకర్ కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక యాంకర్ గానే కాదు సినిమాల్లోనూ నటించింది ఉదయభాను. 10 వతరగతి చదువుతుండగా మొదటి సినిమా ఎర్రసైన్యంలో చేసింది ఉదయభాను. తెలుగుతోపాటు తమిళ,కన్నడ సినిమాలో నటించింది ఉదయభాను. ఇక పెళ్లి తర్వాత ఉదయభాను బుల్లితెర పై కనిపించలేదు. ఇక ఇప్పుడు తిరిగి సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు ఉదయభాను. ఇటీవలే త్రిబాణధారి బార్బరిక్ అనే సినిమాలో నటించింది ఉదయభాను. సినిమాలతో పాటుఅడపాదడపా యాంకరింగ్ కూడా చేస్తుంది ఉదయభాను. మొన్నామధ్య ఓ ఈవెంట్ లో యాంకరింగ్ లో సిండికేట్ ఏర్పడింది అని షాకింగ్ కామెంట్స్ చేసింది ఉదయభాను. అయితే సుమను ఉద్దేశించి ఆమె కామెంట్స్ చేసింద కొంతమంది అభిప్రాయపడుతున్నారు. దాంతో రీసెంట్ గా సుమ భర్త రాజీవ్ కనకాల సెటైర్ వేశారు. తిరిగి దీనిపైఉదయభాను కౌంటర్ ఇచ్చింది.

# ఓటీటీలోకి రజనీకాంత్ కూలీ ఎప్పుడంటే?




**టాలీవుడ్,సెప్టెంబర్04:**సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాలు ఏ స్థాయిలో పండగలా మారతాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన నటన, స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్ అంటే అభిమానులకు పండగే. తాజాగా రజనీకాంత్,సంచలన దర్శకుడు లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ కూలీ థియేటర్లలో ఘన విజయం సాధించింది. ఆగస్టు 14న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్లవర్షం కురిపించి,మాస్ ఆడియన్స్‌తో పాటు ఫ్యామిలీఆడియన్స్‌ని కూడా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ బ్లాక్‌బస్టర్ సినిమా డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో సెప్టెంబర్ 11నుంచి కూలీనిస్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఒక కొత్త పోస్టర్‌ను కూడా రిలీజ్ చేసింది. దీంతో థియేటర్లలో చూడలేకపోయిన అభిమానులకు ఇంట్లోనే సినిమా అనుభూతిని ఆస్వాదించే అవకాశం లభించనుంది. మాస్ స్క్రీన్ ప్రెజెన్స్ చూపించారు. థియేటర్లలో కూలీకి వచ్చిన స్పందన గురించి చెప్పుకుంటే, రజనీకాంత్ ఎనర్జీ, లోకేశ్ కనగరాజ్ దర్శకత్వ ప్రతిభ ప్రధాన హైలైట్‌లుగా నిలిచాయి. ప్రత్యేకంగా యాక్షన్ సన్నివేశాల్లో రజనీ తనవయసును మరచిపోయేలా మాస్ స్క్రీన్ ప్రెజెన్స్ చూపించారు. రజనీ పాత్రలోని ఎమోషన్, యాక్షన్ రెండూ ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఈ చిత్రంలో మరో ప్రత్యేక ఆకర్షణ టాలీవుడ్ కింగ్ నాగార్జున పోషించిన సైమన్ పాత్ర. విశాఖపట్నం పోర్టు నేపథ్యంగా సాగే కథలో నాగార్జున ఓ డాన్‌గా రఫ్ఫుగా కనిపించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు.

# భాగ్యనగరానికి రానున్న అమిత్ షా




ఈనెల 6వ తేదీన హైదరాబాద్‌లో భారీగా గణేష్ నిమజ్జనం జరగనున్నది. అట్టహాసంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రకు అమిత్ షా ముఖ్య అతిథిగా రానున్నారు. ఈ సందర్భంగా ఆయన షెడ్యూల్డ్ ఖరారైంది. శనివారం ఉదయం 11గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి మధ్నాహ్యం 1:10కి బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి పక్కనే ఉన్న ఐటీసీ కాకతీయ హోటల్ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 నుంచి 3 వరకు బీజేపీ నేతలతో కీలక సమావేశం నిర్వహిస్తారు. అనంతరం గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొంటారు. ఇంతకీ అమిత్ హఠాత్తుగా ఎందుకొస్తున్నారు?అమిత్ షా స్వామి కార్యంతో పాటు పార్టీ కార్యం కూడా పూర్తి చేసే ప్లాన్ తో వస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక తర్వాత తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్నారు. బీజేపీలో అంతర్గత కలహాలు పార్లమెంట్ సమావేశాల సమయంలోనే అధిష్టానం దృష్టికి చేరడంతో వాటిపై దృష్టి సారించేందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం, వరదలపై చర్చించే అవకాశం రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింత వ్యవహారం, వరదల నష్టాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపే చర్చించే అవకాశం ఉందని పార్టీ నేతలు భావిస్తున్నారు. నేతల మధ్య సమన్వయలోపం, అంతర్గత విభేదాలపై గట్టిగా మందలించే అవకాశం లేకపోలేదన్న చర్చ సాగుతోంది. ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ కాగా తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పాటు స్థానికసంస్థల ఎన్నికలకు సంబంధించిన దిశానిర్దేశాలను ఇవ్వడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేలా ప్రణాళికలతో అమిత్ షా రానున్నారు. రాష్ట్ర కమిటీ ఏర్పాటుపై హైకమాండ్ దృష్టి సారించింది. బీజేపీ ఆదేశిస్తే నిమజ్జనం తర్వాత నూతన కమిటీ అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.

# అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి



**హైదరాబాద్,సెప్టెంబర్04:**అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరూతూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అసోషియేషన్ (ఎఐటియుసి)రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి, రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరి సీతా మహాలక్ష్మిలు మంత్రి సీతక్కకు విజప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం సచివాలయంలో ఆమెకు వినతి పత్రం అందించారు. పోషణ్ ట్రాకర్ యాప్లో భాగంగా ఫేస్రికగ్నైజేషన్ సిస్టము అమలు చేయడంతో అంగన్ వాడీలు సేవలు అందించేందుకు ఇబ్బందులనుఎదుర్కొంటున్నామన్నారు. డిజిటైలేజషన్ ఆమోదించదగ్గదే ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ సేవలు గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు, 6 నెలల నుండి3 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు టేక్ హోమ్ రేషన్ (టిహెచ్ఆర్) మరియు పోషక సహాయంఅందించేవని, అయితే, ఇప్పుడు ఎఫ్ఎర్ఎస్ అమలుతో అనేక మంది లబ్ధిదారులు పోషకాహారాన్ని పొందలేకపోతున్నారు. డిజిటైలేజషన్ ఆమోదించదగ్గదే కాని ఇది బలహీన వర్గాలకోసంఇబ్బందికలిగించేసాధనంగా మారకూడదన్నారు. ఎస్ఆర్ఎస్ తప్పనిసరి అమలు రద్దు చేయాలని, ఆధార్ లేదా ఫేస్ రికగ్నిషన్ లేకుండా అర్హులైన లబ్ధిదారులు పోషణ పొందేలా చూడాలన్నారు. ఎన్హెచ్ఎటిఎస్ పోషణ ట్రాకర్ యాప్లను ఒకటిగా రూపొందించి సరళతరం చేయూలని మంత్రికి వారు విజప్తి చేశారు.

# మనీలాండరింగ్ కేసులో క్రికెటర్ శిఖర్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్03:**టీమిండియా మాజీ స్టార్ ఓపెనర్, గబ్బర్‌గా అభిమానులను అలరించిన శిఖర్ ధావన్ ప్రస్తుతం తీవ్ర సమస్యల్లో చిక్కుకున్నాడు. కేంద్ర ప్రభుత్వ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అతనికి సమన్లు జారీ చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్ 1కేసులో మనీలాండరింగ్ కోణంలో విచారణ చేయాల్సిన అవసరం ఉందని ఈడీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో శిఖర్ ధావన్ గురువారం ఈడీ కార్యాలయానికి హాజరు కావాలని నోటీసులు అందాయి. 1అనే బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ భారత్‌లో నిషేధితమైంది. అయినప్పటికీ ఈ ప్లాట్‌ఫామ్ ఆన్‌లైన్ ద్వారా యూజర్లను ఆకర్షిస్తూ, పెద్ద స్థాయిలో అక్రమ డబ్బు లావాదేవీలకు కారణమవుతోందని దర్యాప్తు సంస్థలు ఇప్పటికే గుర్తించాయి. ఈ నేపథ్యంలోనే ఈ కంపెనీకి ప్రమోటర్‌గా, బ్రాండ్ అంబాసిడర్‌గా శిఖర్ ధావన్ వ్యవహరించాడని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో అతనిని మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద విచారించనున్నారు. చట్ట విరుద్ధంగా నడుస్తున్న ఈ యాప్స్ గతేడాది ఆగస్టులో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన శిఖర్ ధావన్.. క్రికెట్ విశ్లేషకుడిగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. ఐపీఎల్ కు కూడా దూరమైన అతను. లెజెండ్స్ క్రికెట్ ఆడుతున్నాడు. ఇతర ఫ్రాంచైజీ లీగ్స్ కూడా ఆడే అవకాశం ఉంది. బెట్టింగ్ యాప్స్ కేసులో గత నెలలో మాజీ క్రికెటర్ సురేష్ రైనాను కూడా ఈడీ విచారించింది. అలాగే.. నటులు రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, విజయ్ దేవరకొండలను కూడా తెలంగాణ పోలీసులు అక్రమ బెట్టింగ్ ప్రమోషన్లపై విచారించారు. చట్ట విరుద్ధంగా నడుస్తున్న ఈ యాప్స్ ప్రజలను మోసం చేసి కోట్లాది రూపాయల పన్నులు ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్‌ను పూర్తిగా నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లును తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే చట్ట విరుద్ధమైన బెట్టింగ్ ప్లాట్ ఫామ్స్‌పై ప్రభుత్వం కొరడా ఝులిపిస్తోంది. శిఖర్ ధావన్ వంటి క్రికెటర్ పేరు శిఖర్ ధావన్ 1యాప్‌లో సహ యజమానిగా తేలితే తీవ్రమైన శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం 3 నుంచి 7 ఏళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కట్టాల్సి ఉంటుంది. ఈ అక్రమ యాప్ ద్వారా ధావన్ సంపాదించిన డబ్బు, ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. కొత్తగా తెచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ప్రకారం ఈ నేరానికి 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.1 కోటి వరకు జరిమానా కట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం శిఖర్ ధావన్ ఆరోపణలు మాత్రమే ఎదుర్కొంటున్నాడు. ఇంకా నేరం రుజువు కాలేదు. శిఖర్ ధావన్ వంటి క్రికెటర్ పేరు ఒక అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ కేసులో బయటకు రావడం క్రికెట్ అభిమానులను నిరాశకు గురి చేసింది. ప్రస్తుతం ఈడీ విచారణ కీలకమైంది. వాస్తవాలు బయటకొచ్చే వరకు ఈ కేసు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారడం ఖాయం.

# అన్ని పార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన అమిత్ మిశ్రా




**న్యూఢిల్లీ,సెప్టెంబర్04:**భారత క్రికెట్‌లో వెటరన్ లెగ్ స్పిన్నర్‌గా గుర్తింపు పొందిన అమిత్ మిశ్రా తన సుదీర్ఘ 25 ఏళ్ల ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌కు అధికారికంగా వీడ్కోలు పలికాడు. టెస్ట్, వన్డే, టీ20 ఇలా అన్ని ఫార్మాట్లలో భారత్ తరఫున రాణించిన మిశ్రా, ముఖ్యంగా ఐపీఎల్‌లో హ్యాట్రిక్‌ల రారాజుగా ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో, క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన ఆయన, గాయాల కారణంగా గత కొన్నిసంవత్సరాలుగా ఆటలో క్రమంగాదూరమవుతున్నానని, ఇక యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మిశ్రా 2003లో భారత జట్టులోకి ప్రవేశించి టెస్ట్ క్రికెట్‌లో తన లెగ్ స్పిన్‌తో ఆకట్టుకున్నాడు. టెస్టులలో 150కి పైగా వికెట్లు, వన్డేలు, టీ20ల్లో కూడా కీలక విజయాలు సాధించి జట్టుకు సేవలందించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో స్థిరమైన స్థానం దక్కకపోయినా, ఆయన ప్రతిసారి తిరిగి వచ్చి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. 2016లో న్యూజిలాండ్‌పై టెస్ట్ సిరీస్‌లో కీలక ప్రదర్శన చేయడం, వన్డేల్లో హ్యాట్రిక్ సాధించి అరుదైన రికార్డు నమోదు చేయడం ఆయన కెరీర్‌లోని మైలురాళ్లు. నన్ను ఎంతగానో ఆదరించిన అభిమానుల ఈ సందర్భంగా మిశ్రా మాట్లాడుతూ, క్రికెట్ లో నా ఈ 25 ఏళ్ల ప్రయాణం ఎన్నో మధుర జ్ఞాపకాలను మిగిల్చింది. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ ,హర్యానా క్రికెట్ అసోసియేషన్, సహాయక సిబ్బంది, సహచరులు, నా కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. నేను ఎక్కడ ఆడినా నన్ను ఎంతగానో ఆదరించిన అభిమానుల ప్రేమ, మద్దతును ఎప్పటికీ మరిచిపోలేను. క్రికెట్ నాకు అన్నీ ఇచ్చింది. మైదానంలో గడిపిన ప్రతీ క్షణం నా జీవితాంతం గుర్తుండిపోతుంది" అని తెలిపాడు. ఇక, భవిష్యత్తులో కోచింగ్, కామెంటరీ, యువ క్రికెటర్లకు మెంటార్‌గా వ్యవహరిస్తూ ఆటకు దగ్గరగా ఉండాలనుకుంటున్నట్లు మిశ్రా తన ప్రకటనలో పేర్కొన్నాడు. హైదరాబాద్ తరఫున ఈ ఘనత అంతర్జాతీయ క్రికెట్ కంటే ఐపీఎల్ లోనే మిశ్రాకు విశేషమైన గుర్తింపు లభించింది. ఐపీఎల్ చరిత్రలో మూడు వేర్వేరు జట్ల తరఫున మూడు హ్యాట్రిక్ లు సాధించిన ఏకైక బౌలర్ గా ఆయన అరుదైన రికార్డు సృష్టించాడు. 2008లో ఢిల్లీ డేర్ డెవిల్స్, 2011లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్, 2013లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున ఈ ఘనత సాధించాడు. ఐపీఎల్ లో మొత్తం 162 మ్యాచ్ లు ఆడి 174 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ఏడో స్థానంలో నిలిచాడు. 2024 ఐపీఎల్ లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున రాజస్థాన్ రాయల్స్‌తో ఆడిన మ్యాచే ఆయన చివరి ప్రొఫెషనల్ మ్యాచ్.

# బ్రాంకో టెస్టు తప్పనిసరి కాదు, యోయో టెస్టుపై ఫోకస్




**న్యూఢిల్లీ,సెప్టెంబర్04:**భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు క్రికెటర్ల ఫిట్‌నెస్ పరీక్షల విషయంలో వెనకడుగు వేసినట్లు తెలుస్తోంది. వివాదాస్పదంగా మారిన బ్రాంకో టెస్టును తప్పనిసరి చేయకూడదని నిర్ణయించినట్లు బీసీసీఐ వర్గాల సమాచారం. ఆటగాళ్ల నుంచి వచ్చిన వ్యతిరేకత మరియు విమర్శల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. బ్రాంకో టెస్టుపై విమర్శలుబ్రాంకో టెస్టు రగ్బీ వంటి కఠినమైన క్రీడల కోసం రూపొందించబడింది, ఇది ఆటగాళ్ల స్టెమినా మరియు కార్డియో ఫిట్‌నెస్‌ను అంచనా వేస్తుంది. ఈ పరీక్షలో ఆటగాళ్లు 20,40,60 మీటర్ల దూరాలను పరుగు తీయాలి. అయితే, క్రికెట్‌లో ఉండే కదలికలకు ఈ టెస్టు సరిపోదని నిపుణులు విమర్శించారు. కొందరు ఈ పరీక్షను సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మను లక్ష్యంగా చేసుకుని తీసుకొచ్చారని ఆరోపించారు. యోయో టెస్టు కొనసాగింపుబీసీసీఐ వర్గాల ప్రకారం, ప్రస్తుతం క్రికెటర్ల ఫిట్‌నెస్ అంచనాకు యోయో టెస్టు ప్రాధాన్యంగా కొనసాగుతుంది. బ్రాంకో టెస్టుపై వ్యతిరేకత కారణంగా ఆసియా కప్ ముందు దానిని అమలు చేయకపోవచ్చని సమాచారం. యోయో టెస్టు క్రికెటర్ల ఫిట్‌నెస్ స్థాయిని అంచనా వేయడానికి మరింత సముచితమని బీసీసీఐ భావిస్తోంది. ఆసియా కప్ కోసం టీమ్ ఇండియా సన్నాహాలు భారత జట్టు ఆసియా కప్ కోసం సెప్టెంబర్ 4న దుబాయ్‌కు బయలుదేరనుంది. ఆటగాళ్లు సెప్టెంబర్ 5 నుంచి ఐసీసీ అకాడమీలో ప్రాక్టీస్ ప్రారంభిస్తారు. మేనేజ్‌మెంట్ అనుమతిస్తే, సాధారణ ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది, అయితే బ్రాంకో టెస్టు అమలు అనిశ్చితంగా ఉంది. బ్రాంకో టెస్టు తప్పనిసరి కాదు, యోయో టెస్టుపై ఫోకస్ సోహమ్ దేశాయ్ వ్యాఖ్యలు బీసీసీఐ మాజీ స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్ ఈ విషయంపై స్పందిస్తూ, ఫిట్‌నెస్ పరీక్షలు కాలానుగుణంగా మారతాయి. యోయో టెస్టు వంటివి జట్టు ఎంపికకు ప్రమాణం కాదు, కేవలం ఆటగాళ్ల ఫిట్‌నెస్ స్థాయిని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి" అని అన్నారు.

# 15న తిరుపతి జాతీయ మహిళా సాధికారత సదస్సు



**ఆరోగ్యం,సెప్టెంబర్03:**శ్రీకాళహస్తి : తిరుపతి జిల్లాలోని తిరుపతి కేంద్రంలో ఈ నెల 14,15న జాతీయ స్థాయి మహిళా సాధికారిత సదస్సును నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే అతిథులు పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్ళాలంటే పరిసరాల్లో పుణ్యక్షేత్రాల్లో పార్కింగ్ ఏర్పాట్లును అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మహిళా సాధికారిత సదస్సుకు భారతదేశంలోని సుమారు 250 మంది మహిళా ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరౌతారని సమాచారం. ఇందుకు సంబంధించి తిరుపతిలోని రాహుల్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేయుటకు రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. శ్రీకాళహస్తి పార్కింగ్ ఏర్పాట్ల పరిశీలనఒక వేళ 15న ప్రజా ప్రతినిధులు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తే అన్ని వాహనాలకు పార్కింగ్ పరిస్థితి ఏమిటన్నది ప్రభుత్వ ప్రతినిధి రాజ్‌కుమార్, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్‌రెడ్డితో కలసి సన్నిధి వీధి పరిసరాలను పరిశీలించారు. ఇక్కడ పార్కింగ్‌కు సంబంధించి ఆర్డీఓ భాను ప్రకాష్‌రెడ్డి, శ్రీకాళహస్తి తహసీల్దార్ జనార్ధన్ రాజు, సూర్యప్రకాశ్‌రావు తదితరులు పరిశీలించారు. 15న తిరుపతి జాతీయ మహిళా సాధికారత సదస్సుసదస్సుకు ముఖ్య అతిథుల రాక తిరుపతి పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన జాతీయ మహిళా సాధికారిత సదస్సు ప్రారంభానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై సదస్సును ఉద్దేశించి రాష్ట్రం అమలు చేస్తున్న మహిళల సదుపాయాలు, భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న పథకాలపై కూడా ముఖ్యమంత్రి వివరించనున్నారు. రాజ్యాంగ పరంగా మహిళలకు కల్పిస్తున్న అవకాశాలతో పాటు రాబోయే రోజులపై మహిళా ప్రతినిధులు అవగాహన పొందనున్నారు. ముగింపు సమావేశానికి రాష్ట్ర గవర్నర్ నజీర్ హాజరుకావచ్చునని భావిస్తున్నారు. ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల శాసనసభల స్పీకర్లు, ప్రముఖులు కూడా రానున్నారు. కాబట్టి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు గురువారం భక్తి శ్రద్ధలతో స్థానిక సంప్రదాయం ప్రకారం ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఆలయ డెప్యూటి ఇఓ ఎన్.ఆర్.కృష్ణారెడ్డి సంకల్పం చేశారు. ఆలయంలో నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు, సేవలకు తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేసి, మూలవిరాట్లకు పునరేత్తేజం ఇవ్వడం లక్ష్యంగా ఈ పూజలు నిర్వహిస్తున్నారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా జరిగే ఈ ఉత్సవాలకు విశేష ప్రాధాన్యం ఉంది. విశిష్ట పూజలు, అభిషేకాల వైభవంగురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలను పఠిస్తుండగా, శ్రీకాళహస్తి ఉత్సవర్లను మహర్షి భరద్వాజ ఉత్సవమూర్తిని కొలువుతీర్చి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకాలు, విశిష్ట అలంకారాలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించి పూర్ణాహుతి అందించారు. ఈ పవిత్రోత్సవంని ప్రసాదించే కార్యక్రమంగా భావిస్తున్నారు. భక్తుల శ్రేయస్సు కోసం సంప్రదాయ ఉత్సవం శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలోని ప్రతి ధార్మిక కార్యక్రమం లోకకళ్యాణం కోసం నిర్వహించబడుతుందని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్రెడ్డి సూచించారు. మూలవిరాట్లకు మంత్రాలతో నూతన తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతం సస్యశ్యామలంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీస్సులు అందుతాయని తెలిపారు. ఈ పవిత్రోత్సవ కార్యక్రమాలను సంప్రదాయ పద్ధతిలో ఐదు రోజుల పాటుగా వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఇఓ డి. బాపిరెడ్డి వివరించారు.